717) ఆహిరి

ప॥ అందరికి నెక్కుడైన హనుమంతుడు । అందుకొనె సూర్యఫలమని హనుమంతుడు ॥

చ॥ బల్లిదుడై లంకజొచ్చి బలురాకాసుల గొట్టి । అల్లకల్లోలము చేసె హనుమంతుడు ।
వొల్లనె రాముల ముద్దుటుంగరము సీత కిచ్చె । అల్లదె నిలుచున్నాడు హనుమంతుడు ॥

చ॥ దాకొని యాకెముందర తనగుఱు తెఱిగించి । ఆకారమటు చూపె హనుమంతుడు ।
చేకొని శిరోమణి చేతబట్టి జలనిధి । ఆకసాన దాటివచ్చె హనుమంతుడు ॥

చ॥ కొంకకిట్టె సంజీవి కొండ దెచ్చి రిపులకు । నంకకాడై నిలిచెను హనుమంతుడు ।
తెంకినే శ్రీవేంకటాద్రిదేవుని మెప్పించినాడు । అంకె కలశాపురపు హనుమంతుడు ॥